**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:151 | volume: 1, Issue:151 | సోమవారం 29 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## పశ్చిమ సముద్ర తీరంలో జలాంతర్గామి
# ప్రయాణం చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ సముద్ర తీర ప్రాంతంలో భారత నౌకాదళానికి చెందిన స్వదేశీ జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌శీర్‌పై ప్రత్యేక జలాంతర్గామి ప్రయాణం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత సముద్ర భద్రతా వ్యూహంలో జలాంతర్గాముల ప్రాధాన్యం, దేశ సముద్ర ప్రయోజనాల పరిరక్షణలో అవి పోషిస్తున్న పాత్రపై రాష్ట్రపతికి అధికారులు సమగ్రంగా వివరించారు.నిజలాంతర్గామి కార్యాచరణ సామర్థ్యాలు, నిఘా వ్యవస్థలు, యుద్ధ సిద్ధతపై అవగాహన పొందిన రాష్ట్రపతి, అక్కడ విధులు నిర్వహిస్తున్న నౌకాదళ సిబ్బందితో నేరుగా మాట్లాడారు. అహర్నిశలు దేశ భద్రత కోసం శ్రమిస్తున్న వారి అంకితభావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవా భావాన్ని ఆమె ప్రశంసించారు. నిశ్శబ్దంగా కానీ సమర్థంగా పనిచేస్తూ దేశాన్ని కాపాడుతున్న నౌకాదళ సిబ్బంది సేవలు గర్వకారణమని పేర్కొన్నారు.నిస్వదేశీ సాంకేతికతతో నిర్మితమైన ఈ జలాంతర్గామి భారత నౌకాదళ వృత్తిపరమైన నైపుణ్యం, యుద్ధ సిద్ధత, జాతీయ భద్రత పట్ల ఉన్న అచంచల నిబద్ధతకు ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలుస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇలాంటి జలాంతర్గాములు దేశ సముద్ర సరిహద్దుల రక్షణలో కీలక బలంగా మారాయని ఆమె అభిప్రాయపడ్డారు.

# జనవరి 10న పీఎస్ఎల్వీ సి 62 ప్రయోగం



**– షార్‌కు చేరుకున్న ఈఓఎస్ ఎన్1 ఉపగ్రహం...**
**– వరుసగా మరో కీలక ప్రయోగాలకు సిద్ధమవుతున్న ఇస్రో...**

**శ్రీహరికోట, డిసెంబర్ 28 :**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో కీలక మైలురాయికి సిద్ధమవుతోంది. పీఎస్ఎల్వీ-సి 62 రాకెట్ ప్రయోగాన్ని జనవరి 10న నిర్వహించేందుకు ప్రాథమికంగా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ ప్రయోగం పీఎస్ఎల్వీ రాకెట్‌కు సంబంధించిన పునఃప్రారంభ మిషన్‌గా ప్రాధాన్యత సంతరించుకుంది.నిఈ ప్రయోగానికి లోడుగా ఉ ఒడే ఈఓఎస్-ఎన్1 భూఅవలోకన ఉపగ్రహం డిసెంబర్ 26న శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. ప్రస్తుతం సమగ్ర పరీక్షలు, సాంకేతిక తనిఖీలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. అన్ని దశలు విజయవంతంగా పూర్తయితే జనవరి 10న రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది.నిపీఎస్ఎల్వీ-సి 62 ప్రయోగం అనంతరం మరో కీలక అడుగు వేయడానికి ఇస్రో సిద్ధమవుతోంది. వాణిజ్యపరంగా పూర్తిగా నిర్మించిన తొలి పీఎస్ఎల్వీ రాకెట్ అయిన పీఎస్ఎల్వీ-ఎన్1ను ఫిబ్రవరి 2026లో ప్రయోగించేందుకు ప్రణాళికలు రూపొందుతున్నాయి. ఈ రాకెట్ ద్వారా ఈఓఎస్-10 ఉపగ్రహంతో పాటు భారత్-మారిషస్ సంయుక్త ఉపగ్రహాన్ని కూడా కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు.నివరుస విజయవంతమైన ప్రయోగాలతో భారత అంతరిక్ష సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇస్రో ముందుకు సాగుతోంది. భూఅవలోకనం, వాతావరణ అధ్యయనం, జాతీయ భద్రత, అంతర్జాతీయ సహకారం రంగాల్లో ఈ ఉపగ్రహాలు కీలక పాత్ర పోషించనున్నాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## ఆపరేషన్ 'అంబీర్ చెరువు'




**హైదరాబాద్,** ఒకప్పుడు సకల జీవకోటికి ప్రాణాధారంగా పేరుగాంచిన ప్రగతినగర్ (అంబీర్) చెరువు నేడు ఆనవాళ్లు కోల్పోయి చెత్తకుప్పగా మారింది. నగరీకరణతో పరిసరాలన్నీ కాంక్రీట్ జంగిల్‌గా మారిపోగా, చెరువు చికెన్, మాంసం, చేపల వ్యర్థాలకు నిలయంగా మారింది. దుర్గంధంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో చెరువుకు పునరుజ్జీవం కల్పించాలంటూ స్థానికులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ను కలిసి వినతి తెలిపారు. క్రిస్మస్ పండుగ, వారాంత సెలవులు ఉన్నప్పటికీ హైడ్రా పనులు ఆగలేదు. రోజుకు ఐదు నుంచి ఆరు లారీలతో, మూడు జేసీబీల సహాయంతో శుభ్రత పనులు కొనసాగాయి. శనివారం వరకు మొత్తం 104 లారీల చెత్తను తరలించినట్లు అధికారులు తెలిపారు. ఇంకా మరో వంద లారీలకు పైగా చెత్త ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రగతినగర్, నిజాంపేట్, కూకట్‌పల్లి ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని, మురుగు శుద్ధి కేంద్రాల ద్వారా శుభ్రమైన నీరు చెరువుకు చేరేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆపరేషన్ 'అంబీర్ చెరువు' విజయవంతమైతే నగరానికి మరో హరిత ఊపిరితిత్తు తిరిగి లభిస్తుందన్న ఆశ స్థానికుల్లో కనిపిస్తోంది.

## ఆమన్గల్ డంపింగ్ యార్డు సమస్యపై ఘాటు వ్యాఖ్యలు చేసిన కల్వకుంట్ల కవిత



**ఆమన్గల్:** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమన్గల్ పట్టణంలో ఉన్న డంపింగ్ యార్డును తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. ఈ సందర్భంగా గుర్రగుట్టం కమల్ నగర్ ప్రాంతంలో జనావాసాల మధ్యనే భారీ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆరేళ్లుగా ప్రజలు ధర్నాలు చేస్తూ, దరఖాస్తులు ఇస్తున్నా పాలకులు, అధికారులు కనీసం స్పందించకపోవడం దారుణమని అన్నారు.నిఈ డంపింగ్ యార్డు కారణంగా స్థానికులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కవిత తెలిపారు. ఇటీవల ఒక బాలింత కూడా మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారని పేర్కొన్నారు. రోజూ చెత్తను కాల్చడం వల్ల విషవాయువులు వ్యాపించి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్లాస్టిక్ చెత్త గుట్టలుగా పేరుకుపోయి పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిఇక్కడి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే పిలిపించి ప్రాంతాన్ని పరిశీలించాలని సూచించారు. డంపింగ్ యార్డు కోసం ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఇప్పటికే స్థలం ఎంపిక చేసి నిధులు మంజూరు చేసినప్పటికీ, అక్కడికి తరలించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. 1994లో గుట్టల ప్రాంతంలో ఇళ్లను కేటాయించి, ఇప్పుడు అక్కడ కూడా నివాసులను పొమ్మనలేని పరిస్థితి సృష్టిస్తున్నారని అన్నారు.నితమ యాత్ర ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని, అప్పటి వరకు ప్రభుత్వానికి సమయం ఇస్తామని కవిత స్పష్టం చేశారు. ఆలోపు సమస్య పరిష్కారం కాకపోతే తామే డంపింగ్ యార్డును శుభ్రం చేస్తామని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి అయినా ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడతామని ఆమె హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీ పడబోమని స్పష్టంగా తెలిపారు.

## వైద్య సేవలు, వైద్య విద్యలో ఐఎంఏ స్వర్ణ అధ్యాయం




**అహ్మదాబాద్ :** వైద్య సేవలు, వైద్య విద్య రంగాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దేశ చరిత్రలో స్వర్ణ అధ్యాయాన్ని లిఖించిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన వికసిత భారత లక్ష్యానికి అనుగుణంగా ఆరోగ్య భారత నిర్మాణం దిశగా ఐఎంఏ అడుగులు వేస్తుండటం అభినందనీయమని ఆయన అన్నారు.నిగుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో నిర్వహించిన వందో జాతీయ వైద్య సదస్సులో అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వచ్చిన వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే దేశ అభివృద్ధికి పునాదని స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, ఆ బాధ్యతను భుజాన వేసుకున్న వైద్యులు దేశానికి నిజమైన సేవకులని కొనియాడారు.నివైద్యులు కేవలం చికిత్సకే పరిమితం కాకుండా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ కీలక పాత్ర పోషించాలని అమిత్ షా సూచించారు. వైద్య విద్య, పరిశోధన, సేవా రంగాల్లో ఐఎంఏ చేస్తున్న కృషి దేశానికి గర్వకారణమని అన్నారు. ఆరోగ్య రంగంలో స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకువస్తోందని తెలిపారు.నిఈ కార్యక్రమంలో అమిత్ షా ప్రముఖ వైద్యులకు వక్తృత్వ పురస్కారాలు అందజేశారు. అలాగే "ఆరోగ్యకర జీవనానికి వంద అడుగులు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకం ప్రజలకు ఆరోగ్య జీవన విధానంపై మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నివందేళ్ళుగా వైద్య రంగంలో సేవలందిస్తున్న ఐఎంఏ ప్రయాణం దేశ వైద్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని అమిత్ షా అన్నారు. ఆరోగ్య భారత లక్ష్య సాధనలో వైద్యులు తమ సేవలతో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.

## వలిగొండ కాటేపల్లి నూతన రహదారి ప్రారంభం



**యాదాద్రి భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో వలిగొండ నుంచి కాటేపల్లి వరకు రూ.49.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన రహదారిని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ రహదారి ప్రారంభంతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని మంత్రి తెలిపారు.నిగ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బలమైన మౌలిక వసతులు అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.నిఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. రహదారి ప్రారంభంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమైందని, ప్రభుత్వ అభివృద్ధి చర్యలకు ఇది మరో నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్టు చేకూర్తి నవీన్ కు ఘన సన్మానం...



**వేములవాడ డిసెంబర్ 28 (మన వార్త )** వేములవాడ: సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ వారి సేవలను గుర్తించి సాయి రూప ట్రస్ట్ వారు వారి ఆఫీసులో శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం వారికి సాయిబాబా ఫోటో ఫ్రేమ్ ను అందించారు ఈ సందర్భంగా సాయి రూప ట్రస్ట్ వారు సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అటువంటి జర్నలిస్టులను గౌరవించడం మన బాధ్యత అని ఈ సందర్భంగా సాయి రూప ట్రస్ట్ వారు తెలియజేశారు

## ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్28 మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలతో వేడుకల సంబురాలునినిస్వాతంత్ర్యం తెచ్చిన పార్టీకి,తెలంగాణ రాష్ట్ర కలను సాకారం



చేసిన సోనియాగాంధీ కి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలినినికేక్ కటింగ్ చేసి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు ని తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి. Dr,,దనసరి. అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల. అశోక్ సూచనలమేరకునివెంకటాపూర్(రామప్ప)మండల కేంద్రంలో మండల అధ్యక్షులు-చెన్నోజు. సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ (INC) ఆవిర్భావ దినోత్సవం ఏర్పాటుచేయగా,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి. భగవాన్ రెడ్డి విచ్చేసి,పాలకాయ కొట్టారు. అనంతరం,సూర్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నినాదాలతో హోరెత్తించారు. నిఈ కార్యక్రమంలో భాగంగానివెంకటాపూర్(రామప్ప)మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి. శ్రీనివాస్ ,మండల అధ్యక్షురాలు-రుద్రారపు. మమత,జిల్లా ప్రధాన కార్యదర్శి-మిల్కూరి. ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు-దొంతరబోయిన. కుమార్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు-కట్టెకోళ్ల. వెంకటేష్ యాదవ్,సా సెల్ మండల అధ్యక్షులు-మూడు. వీరేష్ నాయక్,దీజ సెల్ అధ్యక్షులు-బూస. సాంబయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు-సా. జాకీర్ హుస్సేన్ మరియు మండలంలోని సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,నూతన ప్రజా ప్రతినిధులు,మాజీ చైర్మన్లు,డైరెక్టర్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు,మహిళా సోదరీమణులు,యువజన కాంగ్రెస్ నాయకులు మరియు అనుబంధసంఘాల నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాములపర్తి విద్యానగర్ కాలనీ పదోవ వార్డులో శ్రమదాన కార్యక్రమం



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 28, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో 10వ వార్డు లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా



గ్రామ సర్పంచ్ భవాని, బాలకిషన్ వచ్చారు ఈ సందర్భంగా బాలకిషన్, మాట్లాడుతూ ప్రతి ఆదివారం స్వచ్ఛ పాములపర్తి గ్రామ పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం చేసుకోవడంనిచాలా మంచిది, యువత ముందుకు రావడం వల్లే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందినిఅని తెలపడం జరిగింది. ఈ శ్రమ దాన కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు మొద్దు చంద్రం, కొండనోళ్ళ నరేష్, గిద్దెల రాజు, శర్ధని అంజి, అక్కారం సంతోష, మొద్దు మహేష్, మొద్దు రాజశేఖర్, గిద్దెల ఎల్లవ్వ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులునిఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యం లో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజును పురస్కరించుకొని పార్టీ జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. నిఅనంతరంమండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూనిని1885 డిసెంబరు 28 న స్థాపితమైన ఈ పార్టీ ఆసియా, ఆఫ్రికాల్లో విస్తరించిన బ్రిటిష సామ్రాజ్యంలో ఉద్భవించిన తొట్టతొలి ఆధునిక జాతీయవాద పార్టీ. 1920 ల నుండి మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ భారత స్వాతంత్ర్యోద్యమంలో అగ్రభాగాన నిలిచి పోరాడింది. నిభారతదేశ ఖ్యాతిని నలుమూలల వ్యాపింపజేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో దోషం చేసింది. నినిఎంతోమంది మేధావులను విద్యావంతులను ఈ దేశ ప్రధానులుగా రాష్ట్ర ముఖ్యమంత్రులుగా అందించిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ దేశ ఆర్థిక రంగం రైతు సంస్కరణ చట్టాలు విద్యా హక్కు చట్టాలు, ఉపాధి హామీ చట్టాలు, ఎన్నో ఉపాధి సంస్కరణలు ఈ దేశానికి అందించడం జరిగింది. నిరాహుల్ గాంధీ గారు ప్రధాని అయేంతవరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. నినిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ నాయకులు,నూతన సర్పంచులు, డైరెక్టర్లు మండల కమిటీ నాయకులు,యూత్ కమిటీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలి అంటూ మహాత్మ గాంధీ

### ఫోటో తో కళ్ళకు నల్ల బ్రాడ్జి కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది

**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం..నినిఏఐసీసీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని నిరసిస్తూ బిజెపి ప్రభుత్వం,నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ



ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మహాత్ముని చిత్రపటాలతో నిరసన తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..నిమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం అంటే దేశ ఐకమత్యాన్ని దెబ్బతీయడం కోసం, బీజేపీంప్రభుత్వ కుట్ర పూరితంగా వ్యవహరించడం, మహాత్మా గాంధీ గారిని అవమానించడం సరియైనది కాదంటూ..నిమళ్ళీ మహాత్ముడు పేరు పెట్టేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది. నిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో మధిర పట్టణం ఉరకలు పెట్టాలి

**-రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం...**
**-మధిర నుంచే దేశానికి దిశా నిర్దేశం జరిగింది...**
**-ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కరెంటు...**
**-మధిర పట్టణ పేదల ఇళ్లకు త్వరలో భూమి పూజ...**
**-విద్య, టూరిజం హబ్ గా మధిర నియోజకవర్గం...**
**-మున్సిపల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు...**



**మధిర, డిసెంబర్ 28( మన వార్త):** స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర అని ఈ పట్టణంలో అభివృద్ధినీ ఉరకలు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. దేశ స్వాతంత్రం,ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి 86 మందితో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన అద్భుతమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర పట్టణ ప్రజల అవసరాలు డ్రైనేజీ ఇతర ఏ సేవలకైనా మాకోసం ఒక కార్యాలయం ఉంది, సిబ్బంది ఉన్నారు అన్న భావన కల్పించేందుకు ఈ భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. భారత స్వాతంత్ర సమరానికి పునాది పడింది మధిర పట్టణాల్లోనే,స్వాతంత్ర సమరయోధులకు ఆశ్రయము కల్పించింది ఈ పట్టణంలోని అని తెలిపారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన నాయకులు పుట్టిన చారిత్రాత్మక నగరం మధిర అన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని ఆవిష్కరించకుండా నిజాం ప్రభుత్వం నిషేధం విధిస్తే సర్దార్ జమలాపురం కేశవరావు సవాల్ విసిరి మారువేషన్లో మధిర నడిబొడ్డున మూడు రంగుల జెండా ఎగురవేశారని అది స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించింది అని తెలిపారు. మధిర సమీపంలోని తొండలగోపవరం కేంద్రంగా నల్లమల గిరిప్రసాద్ నిజాం వ్యతిరేక పోరాటం నడిపారని తెలిపారు. గ్రంథాలయ ఉద్యమం ఆంధ్ర మహాసభలకు మధిర కేంద్రంగా కొనసాగిందని వివరించారు. దేశానికి అంతటికి ఒక సంవత్సరం ముందే స్వాతంత్రం వస్తే తెలంగాణ రాష్ట్రానికి 17 సెప్టెంబర్ 1948లో ప్రధానమంత్రి నెహ్రూ, హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల నాయకత్వంలో నిజాం నుంచి విముక్తి కల్పించి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని తెలిపారు. ఒకపక్క ఏరు మరోపక్క చెరువుతో మధిర పట్టణం విస్తరణ సమస్యను ఎదుర్కొంటుంది జనం మాత్రం మధిరలో నివసించేందుకు పోటీ పడుతున్నారు ఈ సమస్యను పరిష్కరించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం,భూ సేకరణకు నిధులు కూడా కేటాయించామని తెలిపారు. మధిర పట్టణ విస్తీర్ణతో .. డ్రైనేజీ నీరు బయటికి రాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నట్టు తెలిపారు. ఇళ్లలోంచి వచ్చే నీటిని బయటకి పంపుతాం,వరద నీటి కోసం మరో ప్రత్యేక వ్యవస్థను నిర్మిస్తాం తొందర్లోనే వాటికి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం సంబంధిత అధికారులు, వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అదనపు కలెక్టర్ ను ఈ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నియమించాం వారిపైన కలెక్టర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. వర్షం రాగానే కరెంటు స్తంభాలపై చెట్లు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఈ సమస్యను పరిష్కరించేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఎంత గాలి, వర్షం వచ్చిన కరెంటు సరఫరా నిలిచిపోవడం అనేది ఉండదని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్టే మధిర పట్టణంలోని పేదలు నివసించడానికి జి ప్లస్ టు టవర్స్ తో హౌసింగ్ కాలనీ నిర్మించబోతున్నాం త్వరలోనే ఈ కార్యక్రమానికి భూమి పూజ చేస్తామని డిప్యూటీ సీఎం వివరించారు. కోర్టు కొత్త బిల్డింగ్ పనులు శరవేయంగా సాగుతున్నాయని అన్నారు. మధిర పరిసర ప్రాంతాల్లోని రైతులు వారి ఉత్పత్తులను మధిర పట్టణంలో అమ్ముకునేందుకు,మధిర పట్టణ వాసులకు తాజా కూరగాయలు అందుబాటులోకి తెచ్చేందుకు రైతు బజార్ ఏర్పాటు చేశానని డిప్యూటీ సీఎం అన్నారు. మధిర పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలన్న ఆలోచనతో,మన పిల్లలు చదువుకుంటేనే మధిర పట్టణానికి భవిష్యత్తు ఉంటుందన్న దూరదర్శతో డిగ్రీ, జూనియర్,కళాశాల తోపాటు హై స్కూల్ భవనానికి కొత్త బిల్డింగులు నిర్మిస్తున్నాం ఈ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలిచామని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిరను విద్యా కేంద్రంగా మార్చాలని ఆలోచనతోనే అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ లను తీసుకువచ్చినట్టు తెలిపారు. ప్రపంచీకరణతో పరిశ్రమల్లో కొత్త టెక్నాలజీని వినియోగిస్తున్నారు ఆ పరిశ్రమల్లో ఉపయోగించే యంత్రాలను మన ఐటిఐలో ప్రవేశపెట్టి వాటిని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి మన మధిర నియోజకవర్గానికి చెందిన యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. త్వరలో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పనులకు భూమి పూజ చేస్తానని అన్నారు. చదువు పూర్తి చేసుకుని ప్రభుత్వ , ప్రైవేట్ ఉద్యోగం కోసం హైదరాబాద్ వెళ్లి లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్నారు. అయినా ఉద్యోగం రాక యువత, ఖర్చులు భరించలేక మన రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ విషయాన్ని నా పాదయాత్ర సమయంలో అనేకమంది వివరించారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు మధిర పట్టణంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను మంజూరు చేశామని తెలిపారు. హైదరాబాదులో కోచింగ్ ఇచ్చే అత్యుత్తమ లెక్చరర్ల ద్వారా ఆన్ లైన్లో మధిర పట్టణంలోని ఇక్కడే కూర్చుని చదువుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అభివృద్ధి చెందితే స్థానిక రైతులకు యువతకు మేలు చేకూరుతుందన్న ఆలోచనతో మధిర,ఎర్రుపాలెం రెండు ప్రాంతాల్లో ఆధునిక ఇండస్ట్రియల్ పార్కులు ప్రారంభించామన్నారు. ఈ పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమలు పెట్టుకోవడానికి అవసరమైన కరెంటు,నీళ్లు, రోడ్డు,మార్కెట్ వంటి అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకుంటే పరిశ్రమలు పెట్టుకునేందుకు స్థలాలు కేటాయిస్తాం అన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టే మధిర పట్టణంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు. ఎన్ని ఎక్కువ గ్రూపులు పెట్టుకుంటే అంత మంచిది,మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్, సబ్బులు, అగరవత్తుల తయారీ వంటి కార్యక్రమానికి వారం రోజుల్లో భూమి పూజ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిర పట్టణం మన అందరిదీ పట్టణానికి సమీపంలో అమరావతి నగరం, బందర్ పోర్టు, రైల్వే ట్రాక్, నాలుగు గ్రీన్ ఫీల్డ్ హైవేలు వెళ్తున్నాయి ఇక్కడ ఉత్పత్తి చేసే వస్తువులన్నిటిని సులభంగా రవాణా చేసుకునే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. రాజకీయాలు ఎన్నికల వరకే మళ్లీ ఎన్నికలు మరో మూడు సంవత్సరాలకు జరుగుతాయి రాజకీయాలకు అతీతంగా మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం ఎవరికి ఏ ఆలోచన ఉన్న తనతో పంచుకోవాలని డిప్యూటీ సీఎం పట్టణ మేధావులు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. మధిర పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతోంది, ఐదు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం, జమలాపురం ఆలయాన్ని టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేస్తున్నాం అభివృద్ధి నియోజకవర్గంలో మొత్తంగా టెంపుల్, ఎకో టూరిజం అభివృద్ధి చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

## గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్నకేంద్రప్రభుత్వం

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు...**

**మధిర డిసెంబర్29( మన వార్త):** ఏఐసీసీ మరియు టీపీసీసీ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును వీబీ-జీ రామ్ గా మార్చటంపై నిరసన ర్యాలీ



నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ గ చిత్రపటం ఉన్న ఫోటోలను చేతపట్టుకొని మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారునిని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అన్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు. అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు. గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తురని విమర్శించారునిని ఈ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## సిద్ధిపేట పట్టణంలో గాలిపటాల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

**-షేధిత 'చైనా మాంజా' విక్రయిస్తే కఠిన చర్యలు...**
**-సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు...**

**సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 28, ( మన వార్త ప్రతినిధి)**సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు,పట్టణంలోని వివిధ గాలిపటాలు




మాంజా విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.నిదుకాణదారులు ఎవరూ కూడా నిషేధిత చైనా మాంజాను విక్రయించకూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి విక్రయాలు జరిపితే వాళ్ల పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.పశువులు , పక్షులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని, అలాగే వాహనదారులు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని, ఇలాంటి సంఘటనలు జరగకుండా పట్టణంలో వ్యాపారులు మాంజా ధారాలను విక్రయించరాదని సూచించారు.నిఈ దారం విద్యుత్ తీగలకు తగిలితే షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. చైనా మాంజా వాడకం విక్రయం చట్టరీత్యా నేరం. దీనివల్ల జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.ప్రజల భద్రతకు అనుకూలమైన సాధారణ పత్తి దారాన్ని మాత్రమే ఉపయోగించాలని కోరడమైనది. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశాడమైనది.

## ఖైరతాబాద్ క్రాస్‌రోడ్స్ వద్ద పిజేఆర్ వర్ధంతి– ఘన నివాళులు



**ఖైరతాబాద్ డిసెంబర్ 28 మన వార్త:**ప్రజల నాయకుడిగా పేరుగాంచిన దివంగత పిజేఆర్ (పి. జనార్ధన్ రెడ్డి )వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ క్రాస్‌రోడ్స్ వద్ద ఆయన విగ్రహానికి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సహచర కార్పొరేటర్లు హేమ, సునీత, ప్రసన్న పాల్గొని పీజేఆర్ సేవలను స్మరించుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన పీజేఆర్ రాజకీయాల్లో విలువలు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని ఈ సందర్భంగా వారు తెలిపారు.పిజేఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ నివాళుల కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పీజేఆర్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది...**

**ఎల్కతుర్తి డిసెంబర్ 28 మన వార్త ప్రతినిధి** భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ..నిదేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య, వైద్యం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన విధానాలు దేశాభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు.నిస్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఉన్నత విద్యా సంస్థలు, ఐఐటీలు, ఎయిమ్స్ వంటి ప్రముఖ వైద్య సంస్థల ఏర్పాటు ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందన్నారు.నిఅలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులకు మేలు చేసే విధానాలు, పేదలకు ఇళ్ల పథకాలు, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు, విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.నిప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలిచిందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.నిఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు,బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్, దండపల్లి సర్పంచ్ సంపత్, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ బక్కి, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మంద సుమన్ గౌడ్,బావుపేట గ్రామ అధ్యక్షులు లింగమూర్తి, మార్కెట్ డైరెక్టర్ బాబురావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల కుమారస్వామి, పాక రమేష్, డాక్టర్ రమేష్ బాబు, రంజిత్ రెడ్డి, సుమన్, బీమ్ రాజ్, నితిన్, ప్రదీప్,యాదగిరి రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**-గుగ్గిళ్ళ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోయిని ప్రశాంత్...**

**బెజ్జంకి, డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి )** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మన వార్త బెజ్జంకి మండల రిపోర్టర్ రాజశేఖర్ రెడ్డి వారి తాత కేడిక రాం రెడ్డి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ని ఈ కార్యక్రమంలో తిప్పరవేణి శంకర్, మన వార్త రిపోర్టర్ రాజశేఖర్ రెడ్డి,దిశ రిపోర్టర్ ఆవులు మల్లేష్ యాదవ్,వాసంపల్లి రాజు, కేడిక మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో డ్రైనేజ్, పలు గ్రామాల్లో పారిశుద్ధ్యత లేని దుస్థితి

**-మండల కేంద్రంలో, మరియు పలు గ్రామాల్లో కనీస మౌలిక వసతుల లేమితో అల్లాడుతున్న జనాలు...**

**ఎల్కతుర్తి, డిసెంబర్ 28 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో మౌలిక వసతుల లోపం గ్రామస్తుల జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా మురికి కాలువల సమస్య ప్రతి గ్రామంలోనూ తారాస్థాయికి చేరింది. కాలువలను




శుభ్రం చేయకపోవడం, చాలా ప్రాంతాల్లో కాలువలే లేకపోవడంతో మురికి నీరు నేరుగా రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది.నిమండలంలోని అనేక గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారాయి. రోడ్లపై మురికి నీరు నిలిచిపోవడం, ప్రవహించడం వల్ల దుర్గంధం వ్యాపించి పరిసరాలు కాలుష్యంగా మారుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయి గ్రామాలు అస్తవ్యస్తంగా కనిపిస్తున్నాయి. చెత్త కుండీలు నిండిపోవడం, డంపింగ్ యార్డులు నివాస ప్రాంతాలకు అతి సమీపంలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిరోడ్ల పక్కన నియంత్రణ లేకుండా పెరిగిపోయిన చెట్లు, నిలిచిపోయిన మురికి నీటి కారణంగా దోమల సమస్య తీవ్రరూపం దాల్చింది. దోమల ప్రభావంతో జ్వరాలు, ఇతర అంటువ్యాధులు పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రత లోపంతో నిత్యం అష్టకష్టాలు పడుతున్నామని వాపోతున్నారు. అంతేకాక కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని స్థానికులు పేర్కొంటున్నారు.నిగత కొన్ని నెలలుగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో గ్రామాల పురోగతి అక్కడికక్కడే ఆగిపోయిందని వాపోతున్నారు. సమస్యలు ఉన్నప్పటికీ వాటిపై స్పందించే స్థాయి లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.నిఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో నిధుల కొరత ఏర్పడింది. ఈ కారణంగా అనేక పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని సమాచారం. సర్పంచులు ఉన్నప్పటికీ నిధులు విడుదల కాకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.నిఇటీవల కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టడంతో గ్రామపంచాయతీలు మళ్లీ చురుగ్గా మారతాయనే ఆశ గ్రామస్తుల్లో నెలకొంది. ఇకనైనా గ్రామాల్లో అభివృద్ధి పనులు మొదలవుతాయా? మురికి కాలువలు, చెత్త సమస్యలు పరిష్కారమవుతాయా? పరిశుభ్రత, మౌలిక వసతులు మెరుగుపడతాయా? అనే ప్రశ్నలు గ్రామ ప్రజలను వెంటాడుతున్నాయి.నిఇకనైనా పాలకులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎల్కతుర్తి మండలంలోని గ్రామాల దుస్థితిని మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకపోతే ఈ సమస్యలు మాటలకే పరిమితమవుతాయా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## జర్నలిస్టుల అక్రిడేషన్ 252 జీవోను ఉపసంహరించండి




**-జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోం...**
**-బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్...**

**మంచిర్యాల, డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ జీవో 252 ను వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో నెంబర్ 252 ను ఉపసంహరించి జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అంటూ విభజించి పాలించే విధానం మంచిది కాదని అన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ అనేది గుర్తింపు మాత్రమే కాదని వృత్తి బాధ్యత స్వేచ్ఛ గౌరవానికి సంబంధించిందన్నారు. జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే ఎటువంటి నిర్ణయాన్ని అయినా బహుజన్ సమాజ్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. జీవో నెంబర్ 252 ఉపసంహరించి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు.

## జన్ కళ్యాణ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బీఎస్పీ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం...**

**మంచిర్యాల, డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో జన్ కళ్యాణ్ దివస్ సందర్భంగా చేపట్టిన విరాళాల



సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని నీలకంఠేశ్వర హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన జన్ కళ్యాణ్ దివస్ రివ్యూ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బహుజన పితామహుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బీఎస్పీ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం మాట్లాడుతూ,నిభారత రాజ్యాంగ పరిరక్షణకు,నిబహుజనుల ఆత్మగౌరవం, రాజకీయ అధికార సాధనకు, బహుజన ఉద్యమ బలోపేతానికి, సామాజిక ప్రజాస్వామ్య సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీకి విరాళాలు అందించాలని కోరారు. బహుజన సమాజ రక్షణ కోసం సాగే ఈ ఉద్యమానికి బహుజనులే అధిక సంఖ్యలో ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 2వ తేదీ వరకు మూడు లక్షల రూపాయలు విరాళాలుగా సేకరించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్‌లు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు తుకారాం, జిల్లా ఉపాధ్యక్షులు ముదస్సిర్, మాదిపెల్లి రాములు, బొల్లి నరేష్, కృష్ణచైతన్య, పెరుగు రవీందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం




**-సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు...**
**-దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి...**
**-జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్...**
**-వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య...**

**సిద్ధిపేట, జిల్లా,డిసెంబర్ 28,( మన వార్త ప్రతినిధి )** జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని,ఈ వైఖరిని ఐక్యంగా ప్రతిఘటించాలని తెలంగాణ వర్కిగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని నేతాజీ పబ్లిక్ స్కూల్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చి రెండేండ్లు అవుతున్నా... జర్నలిస్టులకు ఇప్పటి వరకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేండ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అక్రెడిటేషన్ల జీవో 239కి బదులు ఇటీవల 252 జీవో జారీ చేసిందని, కొత్త రూల్స్ తో జర్నలిస్టులను అయోమయానికి, ఆందోళనకు గురి చేసిందని అన్నారు. తప్పుల తడకగా ఉన్న ఈ జీవోను వెంటనే సవరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, ఈ సంఘం జర్నలిస్టులకు అండగా ఉంటుందని మామిడి సోమయ్య అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసి సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, సిద్ధిపేట జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, వరయోగుల మురళీధర స్వామి తదితరులు పాల్గొన్నారు.నిటీడబ్ల్యూజేఎఫ్ సిద్ధిపేట జిల్లా కమిటీ ఎన్నికనితెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా సత్తు మహిపాల్ రెడ్డి(సూర్య దినపత్రిక), ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు(తెలంగాణవాణి), ముస్త్యాల యాదగిరి(సూర్య),నికార్యదర్శిగా ఖుద్రత్ అలీ(విజన్ ఆంధ్ర), సహాయ కార్యదర్శులుగా గొట్టెం కోటేశ్వర రావు,ఎడబోయిన శ్రీనివాస రెడ్డి(జనం సాక్షి),నికోశాధికారిగా కుడిక్యాల సంపత్(దిశ),కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్ని(ప్రజాదర్బార్),చెరుకు సతీష్(సుమన్ టీవీ),గుంటిపల్లి శ్రీనివాస్(సీవీఆర్), ధర్మపురి సందీప్(పీపుల్స్ డైరీ), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వరయోగుల మురళీధర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గల్ఫ్ సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించాలి

**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్:–** తెలంగాణ రాష్ట్రానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ తదితర దేశాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వారి సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు లేవని సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి.నినిటీపీసీసీ అధ్యక్షుల, ఎమ్మెల్సీ బి. మహేష్ గౌడ్, మంత్రి వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు తక్కల్లపెల్లి రవీందర్ రావు, ఎల్. రమణ, బీజేపీ ఎమ్మెల్యేలు కె. వెంకటరమణ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి లను ఆదివారం గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు సమర్పించారు. నినిగల్ఫ్ సంఘాల ప్రతినిధుల బృందంలో మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, తోట ధర్మేంద్ర, రత్నగిరి వంశీ గౌడ్, వి. వసంత్ రెడ్డి, గజ్జెల అశోక్, చిట్ల మధు, తోట రమేష్, గొల్లపెల్లి సత్యం, బుర్ర తిరుపతి, రేణుక సయోల, మోత్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్ నేత, సయ్యద్ మహబూబ్ లున్నారు. నినిఎన్నారై శాఖకు ప్రత్యేక మంత్రి నియమించడంతో పాటు, సమగ్ర ఎన్నారై పాలసీతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరాయి. విదేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో మృతి చెందిన వారికీ ఇదే ప్రయోజనం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశాయి.నినిగల్ఫ్ కార్మికుల పిల్లల విద్య, మానసిక–సామాజిక సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించాయి. అలాగే 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ను బలోపేతం చేయడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, నైపుణ్య శిక్షణ, పునరావాసం, అక్రమ రిక్రూట్మెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి.నినిప్రతి సంవత్సరం 'ప్రవాసి తెలంగాణ దివస్' నిర్వహించాలని, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా సేవలందించిన పి. శివ శంకర్ జన్మదినం ఆగస్టు 10న దీనిని అధికారికంగా జరపాలని కోరారు. నిఅలాగే ప్రవాసుల కోసం పీవీ ప్రవాసీ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. నినికేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రవాసి బీమా యోజన విస్తరణ, హైదరాబాద్ లో సౌదీ, కువైట్ కాన్సులేట్ల ఏర్పాటు, వలస కార్మికుల హక్కులను కాపాడేలా కొత్త చట్టంలో మార్పులు చేయాలని కూడా కోరినట్లు సంఘాలు తెలిపాయి.



# ముంబాయి తెలుగు సేనా అద్యక్షులు గా కూరపాటి నరేష్

**మన వార్త ప్రతినిధి గంబీరావుపేట:–** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత రాజన్న సిరిసిల్లా జిల్లా గంబీరావుపేట మండలం లింగన్న పేట గ్రామ వాస్తవ్యులు శ్రీ కూరపాటి నరేష్ గారు శివసేనా (అధికార శిందే (గ్రూపు ) ముంబాయి తెలుగు సేనా అద్యక్షులు గా ఎన్నిక కావడం అభినంధనీయం అని బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అద్యక్షులు నాగెల్ల దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.నినిఒక నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కూరపాటి నరేష్ తల్లి తండ్రులు చాలా సంవత్సరాల క్రితమే ముంబాయి వలస వెల్లారు. మిల్లు కార్మికునిగా తండ్రి బీడి కార్మికురాలుగా తల్లి వారి జీవితాన్ని కొనసాగించారు. నినినరేష్ ముంబాయిలోనే జన్మించి పెద్దవాడై ముంబాయి లోనే విద్యాభ్యాసం ప్రారంబించి ఉన్నత చదువులు చదివి చిన్ననాటి నుండే సామాజిక రంగంలో చురుకుగా పాల్గొనేవారు. నినిముంబాయిలోని వర్లి ప్రదాన కేంద్రంగా మానవ వాత్సల్య ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ను స్థాపించి తమ సంస్థ ద్వారా ఎందరికో మేలు జరిగేలా చేసాడు. నిముఖ్యంగా పేద పిల్లల స్కూలు , కాలేజీలో ఫీజు లు కట్టడంలో , పేదవారికి హస్పిటల్ లో ఆర్థికంగా ఆదుకొని ముంబాయిలో తనదైన ముద్రవేసుకున్నాడు. నినిగత దశాబ్ద కాలం నుండి తమ సంస్థ ద్వారానిఅలా సమాజ సేవ లో కొనసాగుతూనే రాజకీయంగా కూడా ముందుకు సాగుతూ మహారాష్ట్ర మాజి ముఖ్యమంత్రి , ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిందే దృష్టికి వచ్చాడు. నినినరేష్ సేవలకు, రాజకీయంలో చురుకైన యువకునిగా గుర్తించిన శిందే ఏకంగా ముంబాయిలోని తెలుగు వారికి ప్రాతినిద్యం వహించేలా తమ పార్టి శివసేనా తరపున ముంబాయి తెలుగు (శివ ) సేనా అద్యక్షినిగా పదవీ బాధ్యతలు అప్పగించారు. నినిఈ సందర్భంగా తెలుగు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. నినిముంబాయిలో ఎంతోమంది హేమా హేమీలు అయిన తెలుగు ప్రముఖులు ఎందరో ఉన్నారు. నినిఅయినా ఒక బహుజన పద్మశాలి బిడ్డ ఈ ఘనతను సాధించిన సందర్భంగా తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ తరపున శుభాకాంక్షలు అందిస్తున్నామని రాజకీయంగా ఒక బలమైన నాయకునిగా ఎదగాలని తెలుగువారితో పాటు మహారాష్ట్ర లో తమ సేవలను అందించాలని ఈ సంధర్భంగా నాగెల్ల దేవానంద్ కోరారు.



# నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు...

**–ఇల్లంతకుంట మండల కేంద్రంలో తోటి స్నేహితుల శుభాకాంక్షల కార్యక్రమం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు వారి తోటి స్నేహితులు అభినందనలు తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అనంతారం గ్రామానికి చెందిన మల్యాల రాజశేఖర్ 4వ వార్డు సభ్యుడిగా విజయం సాధించగా,గొల్లపల్లె గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తోటి స్నేహితులు వారిద్దరిని ఘనంగా శాలువలతో సత్కరించి,ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేసి గ్రామాభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించారు.



# జర్నలిస్ట్ రాజేందర్ కు ఘన సన్మానం



**జహీరాబాద్, డిసెంబర్ 28 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం గుర్జువాడ గ్రామ సర్పంచ్ మ్యాతరి ప్రియాంక (భర్త) ప్రతినిధి జర్నలిస్ట్ రాజేందర్ ను దళిత, బహుజన సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్ట్ రాజేందర్ గతంలో గ్రామ వార్డు సభ్యులుగా ప్రజలకు మెరుగైన సేవలందించారు. ప్రస్తుతం రాజేందర్ తన భార్య ప్రియాంక ను సర్పంచ్ గా పోటీ చేయించి సర్పంచ్ విజయానికి ప్రధాన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా రాజేందర్ ను, కవేలీ గ్రామ వార్డు మెంబర్ గా ఎన్నికైన పెద్ద భవాని ధన్ రాజు ను డిఎస్పీ కోహీర్ మండల కన్వీనర్, కోహీర్ మండల ఎంజెఎస్ ఇంచార్జ్, బిసి, ఎస్సీ, ఎస్టీ, జెఏసి నాయకులు నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు.

# రుద్రారం నుండి ఏడుపాయల దుర్గామాత దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టిన యువకులు...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** రుద్రారం గ్రామ సర్పంచ్ గా తాను విజయం సాధిస్తే రుద్రారం దుర్గామాత దేవాలయం నుండి ఏడుపాయల దుర్గామాత దేవాలయం వరకు కాలినడక నిర్వహించి మొక్కు చెల్లించుకుంటానని అమ్మవారికి మొక్కడం జరిగిందని దానిలో భాగంగానే నేడు రుద్రారం గ్రామంలోని దుర్గామాత దేవాలయం నుండి ఏడుపాయల దుర్గామాత దేవాలయం వరకు ఆకుల నవీన్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో తాను ఆకుల సంతోష నవీన్ కుమార్ విజయం సాధిస్తే కాలినడకన వచ్చి తన మొక్కు చెల్లించుకుంటానని దుర్గామాత అమ్మవారికి మొక్కుకోవడం జరిగిందని దానిలో భాగంగానే నేడు పాదయాత్ర నిర్వహించి ఏడుపాయల వెళ్లి మొక్కు చెల్లించుకోవడం జరిగిందని నవీన్ తెలిపారు, ముక్కులో భాగంగా రుద్రారం నుండి స్థానిక యువకులతో పాటు పాదయాత్ర నిర్వహించడం జరిగిందని అమ్మవారి కృపాకటాక్షాలు పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఐదు సంవత్సరాలు ఎలాంటి ఒడిదొడ్లు లేకుండా పాలన సాగించే విధంగా పాలకవర్గానికి అమ్మవారు మనోధైర్యాన్ని కల్పిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా ఆశీస్సులు ఇవ్వాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలి

**–రోడ్లపై మద్యం తాగినా, డీజేలు పెట్టినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవునిపట్టణ ఎస్సై రాజశేఖర్...**

**మందమర్రి, డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి):** నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని, రోడ్లపై మద్యం తాగినా, డీజేలు పెట్టినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణ ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.నినూతన సంవత్సర వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తోందని, ముఖ్యంగా యువత ఉత్సాహంతో చేసే విన్యాసాలతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.నినిమద్యం తాగి వాహనం నడిపితే అంతేనిడిసెంబర్ 31 సాయంత్రం నుంచే పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్సై స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లు తేలితే ఏమాత్రం ఉపేక్షించకుండా అక్కడికక్కడే వాహనాలను జప్తు చేస్తామని, డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలని రవాణా శాఖకు సిఫార్సు చేస్తామని తెలిపారు.నినిడీజేలకు నో పర్మిషన్.. రోడ్లపై రచ్చ వద్దు..నిపట్టణ పరిధిలో ఎటువంటి డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదని, ఆయన స్పష్టం చేశారు. అధిక శబ్దాలతో ఇరుగుపొరుగు వారికి, వృద్ధులకు, రోగులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రహదారుల పైన మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటామని అన్నారు.నినిరేసింగ్‌లు చేస్తే క్రిమినల్ కేసులునియువత బైక్‌లపై రేసింగ్‌లు చేయడం, సైలెన్సర్లు తొలగించి అతి వేగంగా ప్రయాణించడం వంటివి చేస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల సంజయ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పుట్టిందని, ప్రపంచ చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ 141 సంవత్సరాల నుండి ఉన్నదంటే అది ప్రజల ఆదరాభిమానాలే అని, ఆనాటి గాంధీ నుండి ఇప్పటి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూనే ఉన్నారని, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. జమీల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డంరజిని, గుడ్ల రమేష్, మంకు రమేష్, సోత్కు ఉదయ్, కనకం రాజు, ఎండి పాషా, మంద తిరుమల్, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, మహిళా నాయకురాలు దరిపెల్లి స్వరూప, గోలేటి లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్, మాయ తిరుపతి, ముదారపు శేఖర్, తుంగపిండి విజయ్, రాయబారపు కిరణ్, ఎండి ఇసాక్, ఎండి జావిద్, కూకట్ల తిరుపతి, నార్లాపూర్ వెంకటేష్, సామ్యూల్, విజయ్, గట్ల సారంగపాణి, బేర వేణు, రాజేష్, లక్ష్మణ్, గజ్జల నరేష్, రేగుల శ్రీనివాస్, లక్ష్మణ్, ఆడెపు వేణు, పాపారావు, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన ఇంద్రానగర్ కాలనీవాసుల కల – 25 లక్షల రూపాయలతో నూతన సి.సి. రోడ్డుకు పనులకు శ్రీకారం

**కల్వకుర్తి ,డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి)** అన్నమాటనునిలబెట్టుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్. నినికల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 21వ వార్డులో ఇంద్రానగర్ కమాన్ నుండి సాయి వాళ్ళ ఇంటి వరకు సి.సి.రోడ్డు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడి వేయించడం జరిగింది.ఆరోజు ఇంద్రానగర్ కాలనీవాసులకు రోడ్ నెంబర్ 3 నుండి ప్రభుత్వ పెట్రోల్ పంప్ వైపు సి.సి.రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చిన బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాట్లాడి ఈరోజు25లక్షలరూపాయలతో సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఇంద్రానగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషి వల్ల ఇంద్రానగర్ కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న ప్రధాన సి.సి.రోడ్డు ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారితో మాట్లాడి 25 లక్షలతో సి.సి. రోడ్డు సాంక్షన్ చేయించడం జరిగిందని ఇంద్రానగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్ని ప్రధాన సమస్యలను తమ దృష్టికి తేవడం జరిగిందని అట్టి సమస్యలను కూడాత్వరలోనేపరిష్కరించడంజరుగుతుందని ఆయన అన్నారు.ఇంద్రానగర్ కాలనీ సి.సి.రోడ్డు పనులను అడిగిన వెంబడే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 25 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని ఆయనకు ఇంద్రానగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫున ఇంద్రానగర్ కాలనీ వాసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరావేసి రాజ్యాంగ పీఠికను చదివారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు, క్రమశిక్షణంతో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ప్రమాణం చేయించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు నిర్విరామ కృషి చేసి దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు వారి పోరాటంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలు అర్పించారని,జైలు జీవితం గడిపిన కీలక పాత్ర పోషించి తరతరాలకు చెరగని ముద్ర కాంగ్రెస్ పార్టీ దేశానికి సేవలు అందిస్తుందని చెప్పారు.నిఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చెర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, జమ్మికుంట మండల మరియు పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాళ్ళు తోట స్వప, పుదరి రేణుక, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్, కాంగ్రెస్ ఫిషరీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు పవన్,కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పొనగంటి రవీందర్, పూదరి శివ కుమార్ గౌడ్, దొడ్డె నవీన్, పింగిలి రమేష్, చెంచాల శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, నరిగే సుమన్, రోమల రాజకుమార్, గుల్లి జాఫన్, చాంద్ పాషా, దేవేంద్రా చారి, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, లింగ రావ్, ప్రవీణ్ గౌడ్,అజయ్ గౌడ్, రమేష్, చింటూ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మడికొండ సురేందర్ రావు ఎన్నిక

**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మడికొండ సురేందర్ రావు ఎన్నికయ్యారు. 11 మంది సర్పంచులు మద్దతు తెలిపారు.గంద్రపల్లె సర్పంచ్ తోట కవిత– లక్ష్మణ్,బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి వనజ–రాజయ్య,వెంకటేశ్వర్ల పల్లె సర్పంచ్ పోల్సాని వినోద–నారాయణరావు, శంభుని పల్లె సర్పంచ్ రాసపల్లి కోమల–సదానందం, అంకుశ పురం సర్పంచ్ కావడి కుమారస్వామి, సైదాబాద్ సర్పంచ్ పూప్పల రాజారాము,పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత పద్మ–కుమార్ ,జగ్గయ్య పల్లె సర్పంచ్ గట్టు హేమలత–వీరన్న , నాగంపేట సర్పంచ్ కప్పల పోచయ్య , పాపక్కపల్లె సర్పంచ్ గజవేణి లక్ష్మి –ఐలయ్య లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ మాజి చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావురావు , సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్, మాదిరెడ్డి వెంకటరెడ్డి,బల్మూరి సుబ్బారావు,తోట లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రాజయ్య పలువురు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మడికొండ సురేందర్ రావు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సర్పంచులకు పేరుపేరునా ధన్యవాదాలు అని చెప్పారు. రానున్న రోజులలో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మృతదేహానికి నివాళి...



**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు శారద గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సాంబశివరెడ్డి ఆదివారం రోజున పరామర్శించి శారద మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతి గల కారణాలను ఆమె భర్త సదానందం ను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, గంగారపు రఘుబాబు, గంగారపు రాహుల్ సదరపు శంకర్ తదితరులు ఉన్నారు.

# ఆపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**–35 ఏళ్ల తరువాత కలుసుకున్న విద్యార్థులు...**
**–నాడు బోధించిన గురువులకు సన్మానం...**

**బెల్లంపల్లి, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**బెల్లంపల్లి లో 35 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.నిబెల్లంపల్లి బజార్ ఏరియా లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పద వతరగతి చదివిన 1989–1990 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.నిపదవ తరగతి చదివి 35 సంవత్సరాలు గడిచిన జ్ఞాపకాలను,చిలిపి చేష్టలు, అల్లరిని, నాటి అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆత్మీయతను పంచుకున్నారు.నాడు బోధించిన గురువులతో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.పరమపదించిన గురువులకు,విద్యార్థులకు శాంతి చేకూరాలని మౌనం పాటించి సంతాపం తెలిపారు. తమను తాము పరిచయము చేసుకొని వారు ఎంచేస్తున్నారు,వారి కుటుంబ సభ్యుల వివరాల తెలిపే పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులను కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.నిఈ బ్యాచ్ లో ఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా,వ్యాపారవేత్తలు వివిధ వృత్తులలో స్థిరపడిన విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు.నాటి గురువులను ఘనంగా సన్మానించి పాద పూజ చేశారు.నిప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,అధ్యాపకులు సుబ్బలక్ష్మి, సరోజన,అజహర్ అలీ,ఆనంద చారి,నారాయణ ఉపన్యాసం ఇచ్చారు.35 సంవత్సరాలు గడచినా తర్వాత కూడా గురువులను గుర్తు పెట్టుకొని ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.పూర్వ విద్యార్థులు ఆటపాటలలో గడిపారు.ఈ కార్యక్రమములో 1989–1990 బ్యాచ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బోడుప్పల్‌లో కుబేర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

**–ముఖ్య అతిథులుగా మంత్రి గడ్డం వివేక్, తోటకూర వజ్రేష్ యాదవ్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 28, మనవార్త.** జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన కుబేర ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇలాంటి వ్యాపార సంస్థల ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.నిప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధంగా ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణ ఉండాలని నిర్వాహకులకు సూచించారు.నిఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, ఫీర్జాదిగూడకార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డీప్యూటి మేయర్ కుర్రి శివకుమార్ గౌడ్,నిర్వహకులు మాజీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్ కుమార్,మాజీ వార్డు సభ్యులు బోమ్మక్ రమేష్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ బోమ్మక్ విశ్వనాథ్,మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోమ్మక్ అజయ్, మాజీ కార్పొరేటర్ లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు బోమ్మక్ నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవోపేతంగా స్వర్ణగిరిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు...

**–దగదగా మెరిసే దీపా కాంతులతో వెలిగిపోతున్న స్వర్ణగిరి క్షేత్రం...**
**–డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు ఉత్తర ద్వార దర్శనాలు...**
**–ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు...**
**–ఆలయ చైర్మన్లు మనేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి** శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యులు నేడు పత్రికా మిత్రులతో మాట్లాడుతూ ఇలా వైకుంఠపురంగా విరాజిల్లుతున్న యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 08 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 10 రోజుల పాటు ప్రతి రోజు శ్రీ స్వామివారికి విశేష అలంకరణ సేవలు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు ఉత్తరద్వార దర్శనాలు.నిరాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.నివైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొనే భక్తుల కోసం ఆన్ లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. పది రోజులపాటు కనివిని ఎరగని తరహాలో స్వామివారి అలంకరణ సేవలు వైభవంగా నిర్వహించడం జరుగుతాయి. వైకుంఠ ఏకాదశి డిసెంబర్ 30వ తేదీన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు వేకువజామున ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. భక్తుల కోసం ఆధ్యాత్మికత , సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.నిస్వామి వారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికి కూడా స్వామివారి అన్న ప్రసాదాన్ని అందజేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.ని సుదీర్ఘ దూరాల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేకమైన పార్కింగ్ సదుపాయం ఆలయ పరిసర ప్రాంతాలతో పాటుగా పురవీధుల్లో మంచినీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిశానిటేషన్ , సమాచార కేంద్రాన్ని , ప్రథమ చికిత్స కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



## కాళేశ్వరం జలాలపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో చర్చ – సానుకూల స్పందన



**–బందనకల్ కొత్త సర్పంచ్....**

**ముస్తాబాద్,డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి) :**బందనకల్ గ్రామానికి కాళేశ్వరం జలాలు తీసుకురావాలనే అంశంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే వేములవాడ ఆది శ్రీనివాస్ ని కలిసి బందనకల్ సర్పంచ్ చిగురు నరేష్ చర్చించడం జరిగింది. బందనకల్ గ్రామానికి సాగునీటి అవసరాలు, రైతుల ఇబ్బందులు, భవిష్యత్ నీటి సమస్యలపై ఆయనకు వివరించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా లో కొత్తగ గెలిచినా సర్పంచ్ లకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానం చేశారు.ఈ విషయాన్ని మరింత లోతుగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, మరోసారి కలసి పూర్తి స్థాయిలో చర్చిద్దాం అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం జలాలను గ్రామానికి తీసుకువచ్చే దిశగా మరోసారి సమావేశం కోసం సోమవారం వెళ్లనున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని,మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం..




**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):** కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో కేంద్రం ప్రభుత్వం 6 కోట్ల 50 లక్షల రూపాయలు నిధుల మంజూరుకు జాతీయ క్రీడలు, యువజన శాఖ పరిపాలనా అనుమతి ఇచ్చిందని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ప్రధాని మోడీ, కేంద్రమంత్రి బండి సంజయ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.నిఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, బైరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత, విద్యార్థుల ప్రతిభకు జమ్మికుంట వేదిక కానుందని, విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడల్లో రాణించి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందవచ్చు అని, నిఉత్తర తెలంగాణ యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణకు వసతులు కల్పించి జమ్మికుంట చుట్టూ పక్కల గ్రామాల యువతీ, యువకులను జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు గా తీర్చి దిద్దవచ్చని ఆలోచనతో కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులు మంజూరు చేయించిన శుభ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పాలాభిషేకం నిర్వహించామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ని4–లేన్ 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చిందని,ఈ ప్రాజెక్టును "ఖేలో ఇండియా పథకం" కింద చేపట్టనున్నారు. ఇందుకోసం కేంద్రం తన వంతుగా రూ 6.50 కోట్లు మంజూరుకు పాలనాపరమైన అనుమతినిచ్చిందని,ఈ మేరకు యువజన అభివృద్ధి, పర్యాటకం ,సంస్కృతి (క్రీడలు) శాఖ అండర్ సెక్రటరీ చంచల్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా పాలనాపరమైన అనుమతినిస్తూ లేఖ రాశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, పల్లపు రవి, బచ్చు శివ, అబ్బిడి తిరుపతి రెడ్డి, బుజునూరు ఉప సర్పంచ్, రాకేష్ ఠాకూర్, ఎమనగండ్ల రామస్వామి, మోడం రాజు, రాము, తూడి రవిచందర్, మ్యాదరి శంకర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ఆకుల తిరుపతి, పోచయ్య, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా బీసీ ఉద్యమాన్ని నడిపించాలి...

**-వేములవాడలో నూతన సర్పంచులకు ఘన సన్మానం...**
**-బీసీల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం...**
**-బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్...**
**-బీసీల ఐక్యత కోసమే గ్రామీణ ప్రాంతాల్లో కమిటీలు....**
**-పొలాస నరేందర్...**

**వేములవాడ, డిసెంబర్ 28 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల బీసీల హక్కుల సాధన కోసం నూతనంగా ఎన్నికైన బీసీ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ముందుండి పోరాడాలని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీసీ సర్పంచులకు మున్నూరు కాపు సంఘ భవనంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అధ్యక్షతన ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండ దేవయ్య పటేల్ ఇతర నాయకులతో కలిసి సర్పంచులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.నిఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 260 సర్పంచ్ స్థానాలకు గాను 120 స్థానాల్లో బీసీలు విజయం సాధించడం వారిలో పెరిగిన రాజకీయ చైతన్యానికి నిదర్శనమన్నారు. బీసీలకు కేటాయించిన రిజర్వుడు స్థానాల కంటే జనరల్ స్థానాల్లోనే ఎక్కువ మంది గెలుపొందడం గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా బీసీ వర్గాలు రాజకీయంగా బలపడుతున్నాయని, భవిష్యత్తులో జనాభా దామాషా ప్రకారం రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా పోరాటాలు సాగించాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల అమల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వర చారికి సమావేశం నివాళులు అర్పించి, ఆయన త్యాగం వృధా పోదని స్పష్టం చేసింది.ఎజిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసమే గ్రామీణ ప్రాంతాల్లో కమిటీలు వేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. బీసీ సాధికారిత సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, బీసీ నేతలు మారం కుమార్, కూరగాయల కొమురయ్య తదితరులు మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని, బీసీల పోరాటం ఎవరికీ వ్యతిరేకం కాదని, కేవలం తమ హక్కుల కోసమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తీగల శేఖర్ గౌడ్, గుజ్జె శివరాం, కందుకూరి రామా గౌడ్, కొండ కనకయ్యతో పాటు పలువురు బీసీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఆవాసంలో వ్యాసుడి విగ్రహ ప్రతిష్ట..



**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో పుష్యమాసం శుక్లపక్షం సప్తమి నాడు ఆదివారం వ్యాసభగవానుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేశారు. సరస్వతి మాత మందిరముకు కొత్తగా రూపురేఖలు దిద్దారు. నిఈ మహోత్తరమైన కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి ,వారి కుటుంబ సభ్యులువిగ్రహ ప్రాణప్రతిష్ఠ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత హోమంలో పాల్గొన్నారు . అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులు పలువురు పెద్దలు, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.విద్యార్థి నులునివిద్యార్థులు కూడా చాలా చక్కగా భజన చేశారు.నిఈ కార్యక్రమాన్ని పురోహితులు ఖపర్తన్ విజయవంతంగా నిర్వహించారు.

## రాజన్న ఆలయం విస్తరణ పనులు వేగవంతం చేయాలి...



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ డిసెంబర్ 28 (మన వార్త)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు మరింత వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.నిఆదివారం సాయంత్రం ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయం విస్తరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు..నివారు మాట్లాడారు. వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు.నిఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ శ్రీ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ, బీఎస్సీ ఎస్సీ అధికారులు రాము, ఈ నరసింహ చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సపతినాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెదమైణవానిలంక తీరక్షయం నివారణ పనుల పరిశీలించిన కేంద్ర ఆర్థిక మంత్రి



**- దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు...**
**- అధికారులతో సమీక్ష, పురోగతిపై ఆరా...**
**- వచ్చే ఏడాది ఆరంభానికి పనులు పూర్తి లక్ష్యం...**
**- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్...**

**పశ్చిమ గోదావరి,** ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లాలోని పెదమైణవానిలంక గ్రామంలో కొనసాగుతున్న తీరక్షయం నివారణ ఎంబాంక్‌మెంట్ నిర్మాణ పనులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో చర్చించి, జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.నిఎన్నేళ్లుగా సముద్ర తీరక్షయం వల్ల పెదమైణవానిలంక గ్రామం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ఎంబాంక్‌మెంట్ ప్రాజెక్టు గ్రామ ప్రజలకు రక్షణ కవచంగా నిలవనుందని తెలిపారు. రాజ్యసభ సభ్యురాలిగా ఉన్న సమయంలో ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా దత్తత తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు.నిఈ తీరక్షయం నివారణ ప్రాజెక్టును కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారని తెలిపారు. శాస్త్రీయ విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు కొనసాగుతున్నాయని, జిల్లా యంత్రాంగం సమన్వయంతో నిర్మాణం సాగుతోందని అధికారులు వివరించారు. ఈ విధానం భవిష్యత్తులో ఇతర తీరప్రాంత గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.నిపనులు నిర్ణీత కాలంలో పూర్తి చేసి గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలని మంత్రి సూచించారు. వచ్చే ఏడాది ప్రారంభానికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే తీరప్రాంత ప్రజల జీవితాల్లో భద్రత, స్థిరత్వం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.


## అయోధ్యలో శ్రీరామ జన్మభూమి మందిరాన్ని దర్శించిన చంద్రబాబు నాయుడు



**- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు...**
**- ఆధ్యాత్మిక ప్రశాంతతను అనుభవించిన నేత...**
**- శ్రీరాముని ఆదర్శాలు యుగయుగాలకు మార్గదర్శకాలు...**

**అయోధ్య, డిసెంబర్ 28 :** తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయోధ్యలోని దివ్యమైన, మహిమాన్వితమైన శ్రీరామ జన్మభూమి మందిరంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోసారి ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకోవడం తనకు ఆధ్యాత్మిక ప్రశాంతతను, మనశ్శాంతిని అందించిందని ఆయన తెలిపారు.నిశ్రీరామ జన్మభూమి మందిరంలో పూజలు చేసిన అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, అయోధ్యలో గడిపిన క్షణాలు అత్యంత ఆధ్యాత్మికంగా, హృదయాన్ని స్పర్శించేలా ఉన్నాయని పేర్కొన్నారు. భక్తి, శ్రద్ధలతో ప్రార్థనలు చేయడం ద్వారా అంతరాత్మకు కొత్త శక్తి లభించిందని అన్నారు.నిశ్రీరాముని జీవన విలువలు, ఆదర్శాలు కాలాతీతమని చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ధర్మం, న్యాయం, కర్తవ్యబద్ధత, త్యాగం వంటి విలువలు ప్రతి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. సమాజం సరైన దారిలో నడవాలంటే శ్రీరాముని ఆదర్శాలను ఆచరణలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.నిశ్రీరాముని బోధనలు దేశ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ప్రేరణనిస్తూ, సరైన మార్గంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర స్థలం దేశ ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఉచితంగా సినిమాలు చూసే యాప్‌లు వాడుతున్నారా?




**హైదరాబాద్** ఈ రోజుల్లో కొత్త సినిమా విడుదలైతే చాలు, థియేటర్‌కు వెళ్లకుండా మొబైల్‌లోనే చూసేయాలనే అలవాటు చాలా మందిలో పెరిగింది. ముఖ్యంగా ఉచితంగా సినిమాలు చూపిస్తామని చెప్పే యాప్‌లకు యువత ఎక్కువగా ఆకర్షితులవుతోంది. కానీ ఈ అలవాటు మిమ్మల్ని తెలియకుండానే తీవ్రమైన సైబర్ ప్రమాదాల్లోకి నెట్టేస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.నిఉచిత సినిమాల కోసం డౌన్‌లోడ్ చేసుకునే పైరసీ యాప్‌లు మీ ఫోన్‌లోకి మాల్వేర్, స్పైవేర్ వంటి హానికర సాఫ్ట్‌వేర్‌ను చొప్పించే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ సైబర్ భద్రతా విభాగం తాజాగా స్పష్టం చేసింది. ఈ యాప్‌ల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, లాగిన్ ఐడీలు, పాస్‌వర్డులు సులభంగా దొంగల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపింది. ఒకసారి ఈ యాప్‌లు ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయితే, వినియోగదారుడికి తెలియకుండానే బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు మాయం అయ్యే ఘటనలు కూడా జరుగుతున్నాయని హెచ్చరించింది.నిఅంతేకాదు, పైరసీ కంటెంట్‌ను వినియోగించడం చట్టపరంగా నేరమని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఇలాంటి యాప్‌లను వాడటం ద్వారా కేవలం డేటా భద్రతే కాదు, చట్టపరమైన ఇబ్బందులు కూడా ఎదురయ్యే అవకాశముంది. అవసరమైన అనుమతులు లేకుండా సినిమాలను ప్రసారం చేసే యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వల్ల మీపై కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.నినిపుణుల సూచన ప్రకారం, సినిమాలు చూడాలంటే అధికారిక ఓటీటీ వేదికలను మాత్రమే ఉపయోగించాలి. కొద్ది రూపాయలు ఆదా చేయాలనే ఆశలో ఉచిత యాప్‌లను వాడితే, మీ జీవితాంతం కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చే పరిస్థితి తలెత్తవచ్చని వారు హెచ్చరిస్తున్నారు. మీ మొబైల్, మీ డేటా, మీ డబ్బు భద్రత మీ చేతుల్లోనే ఉందని గుర్తించి, ఇప్పటికైనా ఉచిత సినిమా యాప్‌లకు దూరంగా ఉ ండటమే మంచిదని స్పష్టం చేస్తున్నారు.

# 2026లో ఇన్వెస్టర్లకు పండగే




**హైదరాబాద్** భారత స్టాక్ మార్కెట్ 2026లో కొత్త శిఖరాల వైపు దూసుకెళ్లేందుకు సిద్ధమవుతోంది. 2025లో ఎదురైన ఒడిదుడుకులను అధిగమించిన మార్కెట్, వచ్చే ఏడాది నిఫ్టీ50 సూచీ 28,000 మార్కును చేరుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్ల తగ్గింపు, భారత కార్పొరేట్ రంగంలో లాభాల వృద్ధి, దేశీయ ఆర్థిక బలమే ఇందుకు ప్రధాన కారణాలుగా మారనున్నాయి. అయితే సంప్రదాయ పెట్టుబడులకే పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా రంగాలను ఎంపిక చేసుకున్నవారికే భారీ లాభాలు దక్కే పరిస్థితి కనిపిస్తోంది.నిరాబోయే ఏడాదిలో ముందంజలో నిలిచే రంగాల్లో మొదటిగా రియల్ ఎస్టేట్ నిలవనుంది. భారత్ ఇప్పుడు కేవలం బ్యాక్ ఆఫీస్ కేంద్రంగా కాకుండా, అంతర్జాతీయ సంస్థలకు వ్యూహాత్మక నిర్ణయ కేంద్రంగా మారుతోంది. విదేశీ కంపెనీలు తమ పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేయడంతో అత్యాధునిక కార్యాలయ స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. గ్లోబల్ సామర్థ్య కేంద్రాలకు అనుసంధానమైన కమర్షియల్ రియల్ ఎస్టేట్, కోవర్కింగ్ సేవలు అందించే సంస్థలు దీర్ఘకాలంలో మంచి లాభాలు అందించే అవకాశముంది.నికృత్రిమ మేధ రంగం మరో ప్రధాన ఆకర్షణగా మారనుంది. భారత్ కేవలం సమాచార సాంకేతిక సేవల దేశంగా కాకుండా, కృత్రిమ మేధ హబ్‌గా ఎదుగుతోంది. అంతర్జాతీయ దిగ్గజాలు భారత్‌లో భారీ పెట్టుబడులతో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నాయి. దేశీయ అవసరాలకు అనుగుణంగా రూపొందుతున్న చిన్న భాషా నమూనాలు, స్వదేశీ సాంకేతిక పరిష్కారాలు అభివృద్ధి చేసే సంస్థలకు 2026లో ప్రత్యేక అవకాశాలు ఏర్పడతాయని నిపుణులు చెబుతున్నారు.నిమూడవ కీలక రంగంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు నిలుస్తున్నాయి. వాహనాల విక్రయాలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, ఛార్జింగ్ కేంద్రాల కొరత పెద్ద సమస్యగా ఉంది. ప్రస్తుతం చాలా మంది వినియోగదారులు పబ్లిక్ ఛార్జింగ్ పాయింట్ల కోసం ఎదురుచూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించే సంస్థలకు 2026లో పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన వచ్చే అవకాశముంది.నిలగ్జరీ ఉత్పత్తుల రంగం కూడా ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. భారతీయుల తలసరి ఆదాయం పెరుగుతుండటంతో వినియోగదారుల అభిరుచులు మారుతున్నాయి. సాధారణ ఉ త్పత్తుల కంటే ప్రీమియం వస్తువులకు ఆదరణ పెరుగుతోంది. ఖరీదైన నివాస ప్రాజెక్టులు, లగ్జరీ వాహనాలు, విలాసవంతమైన గడియారాలు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలు 2026లో రెండంకెల వృద్ధిని నమోదు చేసే అవకాశముందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.నిమొత్తంగా చూస్తే 2026 భారత పెట్టుబడి మార్కెట్‌కు ఒక మైలురాయిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కృత్రిమ మేధ, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రిక్ వాహన మౌలిక సదుపాయాలు, లగ్జరీ వినియోగ రంగాల్లో పటిష్టమైన ఆధారాలు ఉన్న సంస్థలను ఎంపిక చేసుకుంటే ఇన్వెస్టర్లకు సంపద సృష్టి సాధ్యమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే పెట్టుబడులు ఎప్పుడూ ప్రమాదంతో కూడుకున్నవేనని, నిర్ణయం తీసుకునే ముందు ఆర్థిక సలహాదారుల సూచనలు తీసుకోవాలని వారు హెచ్చరిస్తున్నారు.

# లీటరుకు 28.65 కి.మీ మైలేజ్..




**హైదరాబాద్** దేశంలో పెట్రోల్, డీజిల్, వాయు ఇంధన ధరలు క్రమంగా పెరుగుతుండటంతో ప్రజలు ఎక్కువ మైలేజ్ ఇచ్చే వాహనాల వైపు దృష్టి పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ కార్లతో పాటు హైబ్రిడ్ కార్లకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఇంధన పొదుపుతో పాటు పనితీరు కూడా మెరుగ్గా ఉండటంతో హైబ్రిడ్ కార్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. చిన్న బడ్జెట్ వాహనాల నుంచి లగ్జరీ వాహనాల వరకు ప్రస్తుతం మార్కెట్లో అధిక మైలేజ్ ఇచ్చే హైబ్రిడ్ కార్లు అందుబాటులో ఉన్నాయి.నిమైలేజ్ విషయంలో అందరినీ మించి నిలుస్తున్న వాహనంగా మారుతి సుజుకి విక్టోరిస్ నిలిచింది. ఈ మిడ్ సైజ్ ఎస్‌యూవీ హైబ్రిడ్ వేరియంట్ లీటరుకు 28.65 కి.మీ వరకు మైలేజ్ ఇస్తోంది. రూ.10.50 లక్షల నుంచి రూ.19.99 లక్షల మధ్య ధరలో లభిస్తున్న ఈ వాహనం తక్కువ ఖర్చుతో ఎక్కువ పొదుపు కోరుకునే వారికి చక్కటి ఎంపికగా మారింది.నిటయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కూడా మైలేజ్ పరంగా బలమైన వాహనంగా నిలుస్తోంది. మారుతి గ్రాండ్ విటారా ప్లాట్‌ఫామ్‌పై రూపొందిన ఈ ఎస్‌యూవీ లీటరుకు 27.97 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ధర రూ.10.95 లక్షల నుంచి రూ.19.76 లక్షల వరకు ఉంటుంది. టయోటా హైబ్రిడ్ టెక్నాలజీ కారణంగా ఇది విశ్వసనీయత, దీర్ఘాయుష్షుకు పేరుగాంచింది.నిమారుతి సుజుకి గ్రాండ్ విటారా కూడా అదే స్థాయిలో మైలేజ్ అందిస్తోంది. లీటరుకు 27.97 కి.మీ వరకు ఇంధన సామర్థ్యం కలిగిన ఈ వాహనం రూ.10.77 లక్షల నుంచి రూ.19.72 లక్షల ధరలో లభిస్తోంది. సుదూర ప్రయాణాలకు ఇది చాలా అనుకూలమని వినియోగదారులు చెబుతున్నారు.నిపెద్ద కుటుంబాల కోసం రూపొందించిన టయోటా ఇన్నోవా హైక్రాస్ కూడా హైబ్రిడ్ విభాగంలో మంచి ఆదరణ పొందుతోంది. రూ.18.16 లక్షల నుంచి రూ.30.83 లక్షల ధరలో లభించే ఈ కారు లీటరుకు సుమారు 18 కి.మీ మైలేజ్ ఇస్తోంది.నిసూపర్ కార్ల విభాగంలో కొత్త బిఎండబ్ల్యూ ఎం5 హైబ్రిడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. రూ.2.01 కోట్ల ధరతో వచ్చే ఈ ప్లగ్ ఇన్ హైబ్రిడ్ కారు హైబ్రిడ్ మోడ్‌లో లీటరుకు 49.75 కి.మీ మైలేజ్ ఇవ్వడం విశేషం.నిలగ్జరీ ఎంపీవీగా గుర్తింపు పొందిన టయోటా వెల్‌ఫైర్ కూడా హైబ్రిడ్ రూపంలో మంచి ఫలితాలు ఇస్తోంది. రూ.1.20 కోట్ల నుంచి రూ.1.30 కోట్ల ధరలో లభించే ఈ వాహనం లీటరుకు 16 కి.మీ మైలేజ్ అందిస్తుంది.నిఇక అత్యంత శక్తివంతమైన హైబ్రిడ్ ఎస్‌యూవీగా బిఎండబ్ల్యూ ఎక్స్‌ఎం నిలుస్తోంది. రూ.2.55 కోట్ల ధర కలిగిన ఈ వాహనం ప్లగ్ ఇన్ హైబ్రిడ్ టెక్నాలజీతో లీటరుకు 61.9 కి.మీ వరకు మైలేజ్ ఇవ్వడం గమనార్హం.నిమొత్తంగా చూస్తే ఇంధన ధరలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో హైబ్రిడ్ కార్లు వినియోగదారులకు ఖర్చు తగ్గించే ఉత్తమ ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. మైలేజ్‌తో పాటు పనితీరు, సౌకర్యం కోరుకునే వారికి ఈ వాహనాలు మంచి ఎంపికగా నిలుస్తున్నాయి.

# ఈ నెల 31న దేశవ్యాప్తంగా డెలివరీ బాయ్స్ సమ్మె




**హైదరాబాద్** గిగ్ వర్కర్ల సమస్యలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వస్తున్నాయి. స్విగ్గీ, జొమాటో, జెప్టో, బ్లింకిట్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి యాప్‌లకు పనిచేస్తున్న డెలివరీ బాయ్స్ ఈ నెల 31న దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారు. పారదర్శకమైన, న్యాయమైన వేతన విధానం అమలు చేయాలని, హామీ ఇచ్చిన మేరకు పని కేటాయించాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. పది నిమిషాల డెలివరీ మోడల్‌ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని, సరైన ప్రక్రియ లేకుండా అకౌంట్లు బ్లాక్ చేయడాన్ని వెంటనే ఆపాలని డెలివరీ సిబ్బంది కోరుతున్నారు.నిడెలివరీ సమయంలో ప్రమాదాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో మెరుగైన ప్రమాద బీమా కల్పించాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లపై యాప్ కంపెనీలు స్పందించకపోవడంతో సమ్మె తప్పదన్న నిర్ణయానికి వచ్చినట్లు గిగ్ వర్కర్లు చెబుతున్నారు. ఈ నెల చివరి రోజు కావడంతో ఈ సమ్మె ప్రభావం పెద్ద ఎత్తున ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.నిడిసెంబర్ 31న సాధారణంగా ఫుడ్ ఆర్డర్లు, కిరాణా సరుకులు, సూపర్ మార్కెట్ డెలివరీలు భారీగా ఉంటాయి. చాలా మంది న్యూ ఇయర్ వేడుకల కోసం ఆహార పదార్థాలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తారు. ఈ నేపథ్యంలో డెలివరీ సేవలు నిలిచిపోతే రెస్టారెంట్లు, హోటళ్లు, ఫుడ్ స్టాల్స్‌తో పాటు కూరగాయల వ్యాపారులపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది. ఈ సమ్మె కారణంగా ఈకామర్స్ కంపెనీలకు భారీ నష్టాలు వాటిల్లే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## 2025 రివైండ్ భారీ ఫెయిల్యూర్స్ మధ్య టాలీవుడ్‌కు ఆశ వెలిగించిన చిన్న సినిమాలు




**హైదరాబాద్** 2025 సంవత్సరం మొత్తం మీద టాలీవుడ్‌కు పెద్దగా కలిసి రాని ఏడాదిగానే నిలిచింది. భారీ అంచనాలు, భారీ బడ్జెట్లతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పలు స్టార్ హీరోల సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. పెద్ద హీరోల సినిమాలపై ఉన్న అంచనాలు ఎంత ఎక్కువగా ఉంటాయో, అవి విఫలమైతే వచ్చే నష్టాలు కూడా అంతే భారీగా ఉంటాయని ఈ ఏడాది మరోసారి రుజువైంది. మొత్తం వసూళ్లలో పెద్ద సంఖ్యలు కనిపించినప్పటికీ, ఏరియా వారీ లెక్కల్లో నష్టాలే ఎక్కువగా నమోదయ్యాయి. దీంతో ట్రేడ్ వర్గాల్లో టాలీవుడ్ పరిస్థితిపై ఆందోళన వ్యక్తమైంది.నిఇలాంటి కష్టకాలంలోనే చిన్న సినిమాలు ఊహించని స్థాయిలో అద్భుతాలు చేసి పరిశ్రమకు కొత్త ఊపిరి పోశాయి. పెద్ద స్టార్లు, భారీ బడ్జెట్లు లేకపోయినా, బలమైన కథ, నిజాయితీ గల మేకింగ్ ఉంటే ప్రేక్షకులు సినిమాను తప్పకుండా ఆదరిస్తారని ఈ చిత్రాలు నిరూపించాయి. 2025లో ముఖ్యంగా రెండు చిన్న సినిమాలు సంచలన విజయాలు సాధించి, ఈ ఏడాది టాలీవుడ్‌కు ఆశాకిరణాలుగా నిలిచాయి.నిన్యాయవ్యవస్థ నేపథ్యంతో తెరకెక్కిన 'కోర్ట్: స్టేట్ వర్సెస్ నోబడీ' చిత్రం ఈ ఏడాది సంచలన విజయంలో ఒకటిగా నిలిచింది. సున్నితమైన సామాజిక అంశాన్ని తీసుకుని, దాన్ని భావోద్వేగంగా, ఆసక్తికరంగా తెరకెక్కించడంలో చిత్రబృందం విజయం సాధించింది. కథలోని బలమైన భావం, నటీనటుల సహజ నటన ప్రేక్షకులను బాగా కట్టిపడేసింది. ముఖ్యంగా కీలక పాత్రలో నటించిన శివాజీ పాత్ర సినిమాకు ప్రధాన బలంగా మారింది. విడుదలకు ముందే వచ్చిన కాన్ఫిడెన్స్ మాటలు, పాటలకు వచ్చిన ఆదరణ, ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ రావడం సినిమాకు బాగా కలిసొచ్చాయి. థియేటర్లతో పాటు డిజిటల్ వేదికల్లోనూ ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.నిఅంచనాలకు మించిన విజయాన్ని అందుకున్న మరో చిత్రం 'లిటిల్ హార్ట్స్'. మొదట నేరుగా డిజిటల్ విడుదలకు ప్లాన్ చేసిన ఈ సినిమా, థియేటర్లలో విడుదలై అందరినీ ఆశ్చర్యపరిచింది. చాలా తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ, తాజా కథ, కొత్త నటీనటులు, సహజమైన హాస్యంతో యువతను విశేషంగా ఆకట్టుకుంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను షాక్‌కు గురి చేసింది. థియేటర్లలో విజయం సాధించిన తర్వాత డిజిటల్ వేదికలపై కూడా ఈ సినిమాకు మంచి స్పందన లభించింది.నిఇవే కాకుండా 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి సినిమాలు కూడా చిన్న స్థాయిలో విడుదలై మంచి ఫలితాలను అందుకున్నాయి. పెద్ద హీరోలు లేకపోయినా, కథలో కొత్తదనం, పాత్రల్లో నిజాయితీ ఉంటే ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారని ఈ చిత్రాలు మరోసారి రుజువు చేశాయి. భారీ బడ్జెట్ సినిమాలు వరుసగా ఫెయిల్ అయినా, కంటెంట్ ఆధారిత చిన్న సినిమాలు టాలీవుడ్‌కు ఊరటనిచ్చాయి.నిమొత్తం మీద 2025 టాలీవుడ్‌కు కష్టమైన ఏడాదిగా నిలిచినా, ఈ చిన్న సినిమాల విజయాలు భవిష్యత్తుపై ఆశను కలిగించాయి. రాబోయే రోజుల్లో మరిన్ని కంటెంట్ ఆధారిత సినిమాలు వెలుగులోకి వచ్చి, కొత్త ప్రతిభకు గుర్తింపు తీసుకొస్తాయనే నమ్మకాన్ని ఈ ఏడాది చివర్లో టాలీవుడ్‌కు అందించాయి.

## డీసెంట్ టాక్‌తో దూసుకెళ్తున్న 'ఛాంపియన్'




**-10 కోట్ల దిశగా స్పోర్ట్స్ డ్రామా...**

**హైదరాబాద్** యంగ్ హీరో రోషన్ మేక కథానాయకుడిగా నటించిన స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' బాక్సాఫీస్ వద్ద నిలకడగా ముందుకెళ్తోంది. విడుదలైన తొలి రోజు మిక్స్‌డ్ స్పందన వచ్చినప్పటికీ, ఆ తర్వాత వర్డ్ ఆఫ్ మౌత్ బలపడటంతో కలెక్షన్లు మెరుగయ్యాయి. మూడు రోజుల్లోనూ డీసెంట్ వసూళ్లు నమోదు చేస్తూ సినిమాపై మంచి బజ్ కొనసాగుతోంది.నిచిత్రబృందం వెల్లడించిన వివరాల ప్రకారం 'ఛాంపియన్' మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.8.89 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. మొదటి రోజు రూ.4.50 కోట్లు, రెండో రోజు రూ.2.40 కోట్లు రాబట్టిన ఈ సినిమా, మూడో రోజూ అదే స్థాయిలో ఆదాయం పొందింది. వీకెండ్ ముగిసేలోగా లేదా సోమవారం నాటికి రూ.10 కోట్ల మార్క్‌ను దాటే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.నిఈ చిత్రంలో రోషన్ సరసన అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించగా, వీరిద్దరికీ ఇదే తొలి సినిమా కావడం విశేషం. దర్శకుడు ప్రదీప్ అద్వైతం ఈ కథను తెరకెక్కించగా, ఒకప్పటి హీరో నందమూరి కల్యాణ్ చక్రవర్తి 'రాజి రెడ్డి' పాత్రలో ఆకట్టుకున్నారు. అర్చన, కోవై సరళ, వెన్నెల కిశోర్, నరేష్, ప్రకాష్ రాజ్, రచ్చ రవి, హైపర్ ఆది, సంతోష్ ప్రతాప్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిం బ్యానర్లపై జీ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని నిర్మించగా, స్వప్న దత్ నిర్మాతగా వ్యవహరించారు. మిక్కీ జే మేయర్ అందించిన సంగీతం, నేపథ్య సంగీతానికి మంచి స్పందన వస్తోంది.నిస్వాతంత్ర్యం తర్వాత హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో ప్రజలు భయంతో జీవించిన కాలం నేపథ్యంలో కథ సాగుతుంది. తెలంగాణ పల్లెలు రజాకార్ల దౌర్జన్యానికి గురవుతున్న సమయంలో బైరాన్పల్లి గ్రామం వీరోచితంగా ఎదురు నిలుస్తుంది. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ యువకుడు మైఖేల్ సి. విలియమ్స్ ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎదిగి, ఇంగ్లాండ్‌లో ఆడే అవకాశం దక్కించుకున్నా పరిస్థితుల వల్ల అడ్డంకులు ఎదుర్కొంటాడు. ఆ క్రమంలో అతడు బైరాన్పల్లికి చేరడం, అక్కడి ప్రజలతో కలిసి రజాకార్లపై పోరాడటం, చివరికి నిజమైన 'ఛాంపియన్'గా ఎదగడం కథాంశంగా సాగుతుంది.

## సమీపిస్తోన్న టీ20 ప్రపంచ కప్..




**-పాక్ స్టార్ ప్లేయర్లకు చోటు దక్కలేదు...**

**హైదరాబాద్** 2026 ౨20 ప్రపంచ కప్ సమీపిస్తున్న నేపథ్యంలో పాకిస్తాన్ క్రికెట్ పక్కాగా సిద్ధమవుతోంది. ఈ టోర్నీకి తయారీగా జనవరి 7న శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ను ఆడనున్న పాక్ సీనియర్ సెలెక్షన్ కమిటీ తాజా 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అయితే ఈ జాబితాలో కొన్ని స్టార్ ప్లేయర్లు కనిపించకపోవడం వచ్చింది గమనార్హం.నిఇప్పటికే ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్లో పాల్గొంటున్న పాక్ మెగా స్టార్ ప్లేయర్లు  బాబర్ ఆజామ్, షాహీన్ అఫ్రిది, హారిస్ రవూఫ్, మహ్మద్ రిజ్వాన్ □ వీరిద్దరూ సీరీస్‌కు ఎంపిక కాలేకపోవడం అభిమానుల్లో ఆశ్చర్యానికి గురిచేసింది. పోటీగా ఉన్న ఆడపాట, ప్లేయింగ్ షెడ్యూల్స్ వంటి కారణాలతో వీరి ఎంపికలో మార్పులు రాని దానికే ఇది కారణమంటున్నారు అభిమానులు.నిఅదే సమయంలో టీ20లో అన్‌క్యాప్డ్ వికెట్ కీపర్‌గా ఖవాజా నఫే తొలిసారిగా జాతీయ జట్టులో చోటు సంపాదించాడు. నఫే ఇటీవల పాకిస్తాన్ షహీన్స్ జట్టులో కాకపోతే ఆకర్షణీయ ప్రదర్శనతో బయటపడ్డాడు: 32 టీ20ల్లో 688 పరుగులు చేసి 132.81 స్ట్రైక్ రేట్‌తో మంచి గణాంకాలను నమోదు చేశాడు. అలాగే ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ కూడా మళ్లీ టీ20 జట్టుకు తిరిగి వచ్చిన విషయం సెలెక్షన్ కమిటీ నిర్ణయంలో ఉంది.నిపాకిస్తాన్ జట్టు ఈ సిరీస్ గేమ్‌ల ప్రదర్శన ఆధారంగా ౨20 ప్రపంచ కప్ 2026కు ఫైనల్ ఫార్మాట్ జట్టును ఖరారుచేస్తుందని సెలెక్షన్ కమిటీ తెలిపింది. ఈ ప్రపంచ కప్ ఫిబ్రవరి 7న ప్రారంభమవుతుంది. గ్రూప్ దీలో భారత్, పాకిస్తాన్, నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్‌ఏ జట్లు ఉన్నాయి. పాకిస్తాన్ సీఎం మ్యాచ్‌లు సిరీస్‌లో కోలంబో వేదికగా ఉండగా, అక్కడి పరిస్థితులు, పిచ్‌లు ప్రధానంగా స్థానిక వాతావరణానికి తగ్గట్టు ఉంటుంది.నిఇవ్వాళ ప్రకటిన పాక్ జట్టులోని పేర్ల జాబితా ఇలా ఉంది:నిసల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్దుల్ సమద్, అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకార్ జమాన్, ఖవాజా నఫే, మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్ షా, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తరీక్.నిస్టార్ ప్లేయర్లు లేనప్పటికీ యువ, తాజా ప్రతిభలపై బట్టి ఎంపిక చేసిన ఈ జట్టు టోర్నీ కోసం మంచి సన్నాహక ప్రయత్నంలో ఉన్నట్లు కనిపిస్తోంది. అభిమానులు ఇప్పటికే పాక్ ఎంపికపై తమ అంచనాలను వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో చర్చ జరుపుతున్నారు.

## వన్డే సిరీస్‌లో పంత్‌పై వేటు..




**-జట్టులోకి సంచలన బ్యాటర్!**

**హైదరాబాద్** భారత జట్టు న్యూజిలాండ్‌తో జనవరి 11 నుంచి 18 వరకు మూడు వన్డేల సిరీస్ ఆడనుండగా, జట్టు ఎంపికపై సెలక్టర్లు కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ సిరీస్‌కు వికెట్‌కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్‌కు చోటు దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నట్లు సమాచారం. ఫామ్, జట్టు అవసరాలు, కాంబినేషన్‌ను దృష్టిలో పెట్టుకుని పంత్‌ను పక్కన పెట్టాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.నిపంత్ చివరిసారిగా ఆగస్టు 2024లో శ్రీలంకతో వన్డే మ్యాచ్ ఆడాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌కు జట్టులో ఉన్నప్పటికీ ఒక్క మ్యాచ్‌లోనూ తుది జట్టులోకి ఎంపిక కాలేదు. ఈ నేపథ్యంలో కివీస్‌తో సిరీస్‌కు అతడిని తీసుకోకపోవచ్చన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది.నిఇదే సమయంలో దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న ఇషాన్ కిషన్‌కు మళ్లీ అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 517 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచి, జార్ఖండ్‌కు తొలి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించిన ఇషాన్ సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఆ ప్రదర్శనతోనే టీ20 ప్రపంచ కప్ 2026 జట్టులో చోటు దక్కించుకున్నాడు.నిప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో కూడా ఇషాన్ తన బ్యాట్‌తో విధ్వంసం సృష్టిస్తున్నాడు. కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 33 బంతుల్లోనే సెంచరీ సాధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. ఈ వరుస ప్రదర్శనల నేపథ్యంలో ఇషాన్‌ను వన్డే జట్టులోకి తిరిగి తీసుకోవాలనే అభిప్రాయం సెలక్షన్ కమిటీలో బలపడినట్లు తెలుస్తోంది.నిఇక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పి కారణంగా గత సిరీస్‌కు దూరమైనప్పటికీ, కివీస్‌తో వన్డేలకు తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పరిస్థితిపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం ఆయన బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చికిత్స పొందుతున్నాడు. గిల్, శ్రేయస్ అందుబాటులోకి వస్తే జట్టు కాంబినేషన్‌లో మరిన్ని మార్పులు చోటుచేస

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com